
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 326 | గురువారం 9 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఆర్డీటీకి ఊపిరి!

## ఎఫ్‌సీఆర్ఏకు కేంద్రం గ్రీన్ సిగ్నల్!!





- ఆర్డీటీ సేవలు యదాతథంగా కొనసాగింపు.. రెండు మూడు రోజుల్లో అధికార ప్రకటన
- కేంద్ర హెూం శాఖ వ్యక్తం చేసిన అభ్యంతరాలను నివృత్తి చేసిన ఆర్డీటీ మంచో ఫెర్రర్
- ఢిల్లీలో నిత్యం సహకరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సానా సతీష్ బాబు
- సహకరించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అధికార పార్టీ నేతలు ఇతర ప్రజాప్రతినిధులు
- ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్న ఫెర్రర్ కుటుంబం.. ఫలించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు, సీపీఐ, ప్రజా సంఘాల ఆందోళన

**(అంకుశం ప్రతినిధి, అనంతపురం, అక్టోబర్ 8):**
గత 55 సంవత్సరాలకు పైగా అనంతపురం జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల దళితుల సంక్షేమం కోసం విద్యా వైద్య క్రీడారంగంలో అనేక సేవలు చేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి చేసిన సేవలు అందరికీ తెలిసిందే ఇటీవల ఢిల్లీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆర్డిటి మంచో ఫెర్రర్ కు ఢిల్లీకి రావాలని చర్చించాలని ఆహ్వానించింది కేంద్ర హెూమ్ శాఖ లేవనెత్తిన పలు అంశాలను రెండు రోజులుగా మంచు ఫెర్రర్ ఢిల్లీలోనే ఉండి అన్ని విషయాలు వివరించడంతో కేంద్రం హెూం శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ మంచో ఫెర్రర్ అందరూ కలిసి కేంద్ర హెూంశాఖకు వివరించారు కేంద్ర హెూం శాఖ అతి త్వరలోనే ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారమిచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వానికి సమాంతరంగా పేదలను ఆదుకోవడంలో ముందుండి వైద్య, విద్య, తదితర వాటిలో సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) కార్యకలాపాలు యధాతథంగా కొనసాగనున్నాయి. ఆర్డీటీ సంస్థకు విదేశాల నుంచి వచ్చే

- మిగతా2లో



VicenteFerrer
Rural Development Trust






# 10 నుంచి పోరుబాటకు జగన్

- ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది.
- ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ
- ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని




## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

- ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం
- ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.
- గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.

## రూ.87,520 కోట్లతో విశాఖలో

# రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్

- రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం
- 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు




**అనంతపురం**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం

- మిగతా3లో

## ‘అమెరికా’ ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?



- ‘26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి
- ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు
- ఆ సమయంలో హెూంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు.
- మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట



# కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- ఆరుగురి సజీవ దహనం
- రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు
- మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు
- బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం

**రాయవరం**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. మరికొందరికి గాయాలయ్యాయి.

- మిగతా3లో

# రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్

-మొదటిపేజీ తరువాయి

సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధానంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ చేంజర్‌గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డేటా సెంటర్లతో ఓ ఎకో సిస్టం వస్తోందని.. విశాఖ నగరం తదుపరి స్థాయి ఏఐ సిటీగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే ఐటీ రంగానికి మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకూ జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 6.20 లక్షల మందికి నేరుగా ఉద్యోగాలు దక్కనున్నాయి. క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న ఈ డేటా సెంటర్లు టెక్నాలజీ రంగంలో కీలక మలుపు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్థిక ప్రగతి రీజియన్‌ను , నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రైల్వే లైన్‌కు కూడా అనుసంధానిస్తే లాజిస్టిక్స్ వ్యయం తగ్గి ఆయా ప్రాజెక్టులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపుపైనా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యాటకులకు నాణ్యమైన వసతి లభించేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వివిధ కేటగిరీల హోటళ్లకు అనుబంధంగా ఎకో సిస్టం కూడా వచ్చేలా చూడాలని సూచించారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్‌లను నిర్వహించాలని సూచించారు. అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్‌ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్‌తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్‌తో స్థానిక టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్‌ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వైసీపీ గూటికి ఆమంచి



**ఒంగోలు :** పోయిన చోటే వెతుక్కోవాలని చూస్తున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో బలపడాలని భావిస్తున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని చూస్తున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే ఈ నెల 9న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై సమరం మొదలు పెట్టనున్నారు. దానిని చివరి వరకు కొనసాగించాలని చూస్తున్నారు. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫార్ములాను అనుసరించనున్నారు. రాజకీయంగా అవకాశాలు లేని బలమైన నేతలను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఒక బలమైన నేతను పార్టీలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ విషయంలో వై వి సుబ్బారెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అక్కడ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ద్వారా జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేసేందుకు ఆమంచి కృష్ణమోహన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి ప్రకాశం జిల్లా ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది. ఆ పార్టీకి బలమైన నేతగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఉండేవారు. ఈయన వై వి సుబ్బారెడ్డి కి స్వయానా బావ. వైయస్ జగన్మోహన్ రెడ్డికి సుబ్బారెడ్డి బాబాయ్ అవుతారు. ఈ లెక్కన శ్రీనివాస్ రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు. అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి బాలినేని కి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. 2004లో తొలిసారిగా టిక్కెట్ ఇవ్వగా ఆయన గెలిచారు. దీంతో తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2009లో గెలిచిన బాలినేని ని మరోసారి మంత్రి పదవి ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ వెంట అడుగులు వేశారు బాలినేని. 2014లో బాలినేని ఓడిపోగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు బాలినేని. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ని మంత్రిని చేశారు జగన్. కానీ విస్తరణలో తొలగించేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అది మొదలు అనేక రూపాల్లో జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు కు గురి చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జనసేనలో చేరిపోయారు బాలినేని.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్తూ వెళ్తూ బాలినేని జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అనేక రూపాల్లో ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇవి జగన్మోహన్ రెడ్డిని ఎంతో బాధించాయి. అలాగని ప్రకాశం జిల్లాలో బలమైన నేతలు లేరు. కరణం బలరాం ఉన్న ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికేతరుడు. ఇటువంటి పరిస్థితుల్లో బలమైన నేత ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అవసరం. బాబాయ్ వై.వి సుబ్బారెడ్డి ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడు అవసరం. అందుకే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ వైపు జగన్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆయనతో రాయబారాలు పూర్తయ్యాయని? త్వరలో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీలో చేరుతారని ప్రకాశం జిల్లాలో ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఆమంచి కృష్ణమోహన్. 2000లో వేటపాలెం కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2009లో దివంగత రోశయ్య ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి చీరాల నుంచి గెలిచారు. 2014లో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించలేదు. ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచారు. రికార్డ్ సృష్టించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ ఆ ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆ ఇద్దరు నేతల మధ్య జరిగిన ఆధిపత్యంలో కరణం బలరాం వైపు జగన్ నిలిచారు. దీంతో ఆమంచి కృష్ణమోహన్ మనస్థాపానికి గురై 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి వైసీపీని దెబ్బతీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమంచి కృష్ణమోహన్ జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది. కానీ ఆయనను వైసీపీలోకి తీసుకొచ్చేందుకు వైవి సుబ్బారెడ్డి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. త్వరలో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరడం ఖాయమని తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి..

# డ్రోన్ సిటీకి గ్రీన్ సిగ్నల్

**కర్నూలు :** ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ ఏపీలో పర్యటిస్తూ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి ఈనెల 16న ఏపీలో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే కేవలం శ్రీశైలం ఆలయ సందర్శనే కాకుండా ప్రధాని కర్నూలులో డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేస్తారని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి సచివాలయంలో ఆర్టిజిఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.అమరావతిని డ్రోన్ల హబ్ గా మార్చాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కర్నూలులో డ్రోన్ల సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. డిసెంబర్లో ఏపీలో భారీ డ్రోన్ షో నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరగాలని.. ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సిటీ అనేది చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలులో పర్యటించనున్నారు. మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే వేదికపై ప్రధాని చేతుల మీదుగా డ్రోన్ సిటీని ప్రారంభించనున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించనున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం ఆలయ సందర్శన సందర్భంగా పురావస్తు శాఖ ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. ఆలయ సంపద గురించి ప్రధానికి వివరించి ప్రయత్నం చేయనుంది. మరోవైపు భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. దాదాపు మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఇదే సభలో కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు

## ఆర్డీటీకి ఊపిరి!

-మొదటిపేజీ తరువాయి

నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆ సంస్థ ఎఫ్‌సీ (ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఖాతాల్లో ఉన్న నిధులను వినియోగించుకోవడానికి వీలులేకుండా పోయింది. కేవలం ఎల్‌సీ (లోకల్ కాంట్రిబ్యూషన్) ఖాతాలో ఉన్న నిధులనే వాడుకునే అవకాశముంది. ఎఫ్‌సీఆర్ఏను కేంద్రం రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్డీటీ చేపడుతున్న విద్య, వైద్యం, స్వయంఉపాధి కార్యక్రమాల అమలు నిలిచిపోనున్నాయి. ఇందులో కొన్నింటిపై ఇప్పటికే ప్రభావం పడగా త్వరలో ఆస్పత్రులు కూడా మూసివేయాలని ఆర్డీటీ యాజమాన్యం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ కారణంగా ప్రతి ఏటా కరువుతో సతమయ్యే ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. దీంతో ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేసి ఆర్డీటీ సేవలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాలోని టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డితో పాటు పలువురు ఇటీవల అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. అంతకుముందు రాయదుర్గం, రాప్తాడు ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత ఎమ్మెస్ రాజు సురేంద్రబాబు మంత్రి సవితమ్మ బండారు శ్రావణి తదితరులు ముఖ్యమంత్రిని కలిసి సమస్యను వివరించి ఎలాగైనా ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ చేయాలని చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని కోరడంతో కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు, రాజ్యసభ సభ్యుడు, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, గుంటూరు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తదితరులతో కూడిన ఒక బృందాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వద్దకు పంపి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కూడా ఈ విషయమై నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని అధికారికంగా లేఖను అందజేశారు. అంతేకాకుండా ఈ విషయమై వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ ఎంపీ తలారి రంగయ్య కళ్యాణదుర్గంలో పాదయాత్ర చేసి ఆర్డీటీ వల్ల లబ్ధి పొందిన పలువురి కుటుంబాలను కలిసి ఆర్డీటీని రక్షించుకునేందుకు తనతో కలిసి రావాలని కోరారు. అదేవిధంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జిల్లాకు చెందిన ప్రజా సంఘాలు పొలికేక పేరుతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చింది. అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలుఐకమత్యంతో జిల్లా నుంచి ఆర్డిటివెళ్లకుండా కాపాడుకోగలిగారు ఇది ఒక మంచి శుభ పరిణామం మరికొద్ది రోజుల్లో అధికారికంగా కేంద్రం ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది

## ఏకపక్ష నిర్ణయాలేనా

-మొదటిపేజీ తరువాయి

నుంచి ద్వితీయ శ్రేణి నాయకుల వరకూ కలసి కట్టుగా పనిచేసి పార్టీల అభ్యర్థులు విజయం సాధించడానికి సమన్వయ కమిటీ దోహదపడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే ఇతర పార్టీల నుంచి ఎవరినైనా చేర్చుకోవాలనుకుంటే అందులో సమన్వయ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా అనుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మూడు పార్టీలు సమన్వయ కమిటీ విషయమే మర్చిపోయారు. దీనివల్ల మూడు పార్టీల్లో నియోజకవర్గ స్థాయిలో విభేదాలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ మాదిరిగానే జిల్లా స్థాయిలోనూ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్న కూటమి నిర్ణయం కార్య రూపం దాల్చలేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారయ్యారు. కేవలం ఇన్ ఛార్జుల మంత్రులు మాత్రమే నేతల మధ్య విభేదాలను పరిష్కరించాల్సి వస్తుంది. అయితే ఇది సరిపోదని, జిల్లా స్థాయిలో మూడు పార్టీలతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని కూడా యాక్టివ్ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు తమ గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకే పదవులు, కాంట్రాక్టులు దక్కేలా చూస్తుండటంతో మిగిలిన రెండు పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి కమిటీని యాక్టివ్ చేయడంతో పాటు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వినిపిస్తుంది. జనసేన పార్టీతో సమన్వయం కోసం తెలుగుదేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా నియమితులయ్యారు. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన, టీడీపీ మధ్య సమన్వయం కోసం ఈ కమిటీ పని చేస్తుందని నాడు తెలిపింది. జనసేన నుంచి కూడా నాదెండ్ల మనోహర్ తో పాటు మరికొందరి నేతలు నియమించారు. ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించినా ఎన్నికలు, పొత్తు, దాని తర్వాత మాత్రం అది కనుమరుగవ్వడంతోనే ఇప్పుడు పార్టీల్లో కిందస్థాయి నేతల మధ్య సఖ్యత లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం..

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు (%జష్ట్రుఅఎత్తీఖుఎఐ%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత (%ఖుఅస్త్రుశ్రీఖుజూబుఎఅ ూాలఅఫ్ఖు%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

## టీడీపీ నేతల మధ్య సమన్వయం కరువు

**గుంటూరు :** తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదా? పార్టీ కార్యాలయం వల్లనే పార్టీ ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుందా? నేతల మధ్య సమన్వయం లేకపోవడానికి కూడా పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం అనుసరిస్తున్న మెతక వైఖరి అని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత 1995 నుంచి ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏం మాట్లాడాలన్నా అది ముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉండేది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో ఉన్న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మీడియా సమావేశం పెట్టాలన్నా, లేకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలను అయినా ప్రస్తావించాలన్నా ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాల్సి వచ్చేది. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే లైబ్రరీలో అన్ని అంశాలకు సంబంధించిన విషయాలు.. అసెంబ్లీ చట్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమయ్యేది. నాడు దేవేందర్ గౌడ్ నుంచి కింది స్థాయి నేత వరకూ లైబ్రరీకి వెళ్లే అలవాటు ఉండేది. వారు అసెంబ్లీ సమావేశాల్లోనో, మీడియా సమావేశాల్లోనూ మాట్లాడాలంటే లైబ్రరీకి వెళ్లి తాము మాట్లాడబోయే అంశానికి సంబంధించిన వాటిపై అధ్యయనం చేసేవారు. గతంలో ఉన్న విషయాలను కూడా వారు ఆకళింపు చేసుకునే వారు. అధికారంలో ఉన్నప్పుడైనా, లేకపోయినా సరే ఖచ్చితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చి అందుకు సంబంధించిన అంశాలను పరిశీలించేవారు. కానీ

# మతోన్మాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

- సనాతన సేనాని ఇప్పటికైనా కళ్ళు తెరవాలి
- సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా




**అంకుశం న్యూస్ అనంతపురం అర్బన్:: అక్టోబర్ 8 :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఈరోజు సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో ఓ న్యాయవాది కోర్టులో దాడి చేయడానికి దుర్మార్గమని మండిపడ్డారు.బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద చర్యలను తీవ్రంగా నిరసించారు. జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన కిషోర్ ని తక్షణమే శిక్షించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మతోన్మాద చర్యలకు చరమగీతం పాడాలని సనాతన పేరుతో దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి జాతి యావత్తు తలదించుకునే హేయమైన చర్య అని అగ్రహం వ్యక్తం చేశారు. సిజేఐపై దాడి చేయడానికి తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ సానుభూతిపరుడు మత ఉన్మాదంతో చేసిన ఈ చర్య పై దేశవ్యాప్తంగా ప్రజలు మండిపడుతున్నారని తెలిపారు. అణగారినవర్గాలపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో సనాతన పేరుతో పెద్ద ఎత్తున జరుగుతున్న దాడులపై రాష్ట్రంలో కొత్తగా వచ్చిన సనాతసేనా అని ఇప్పటికైనా కళ్ళు తెరవాలని సమాజంలో అసమానతలు పెంచి పోషిస్తున్న బిజెపి పాలకవర్గాలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలని హితవు పలికారు. కేవలం అధికారం కోసం విధానాలను మార్చుకోవడం సరికాదని అన్ని వర్గాల ప్రజల పక్షంగా నిలబడాల్సిన అవసరం ఉందని సనాతన సేనానికి సూచించారు. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పెద్దలు అన్ని వ్యవస్థల గుప్పెట్లో పెట్టుకుని భ్రష్టు పట్టిస్తున్నారని ఈ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని తగ్గిన సమయంలో బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగానికి రక్షకుడిగా ఉంటానని దేశ ప్రజలకు భరోసా కల్పించిన సిజేఐ గవాయ్ పై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు.ప్రజాస్వామ్యం లౌకికవాదం పద్ధతిలో న్యాయవ్యవస్థను సక్రమమైన విధానంలో నిర్వహించే రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న వారిపై అవమానకరమైన చర్యకు పాలపడడం దుర్మార్గమని ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలకు లోబడి ఉన్న దేశంలో మోడీ నాయకత్వంలో కొంతమంది వ్యక్తులు మనువాదాన్ని తీసుకువచ్చేందుకు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు కులాల మతాల వారీగా ప్రజలను విడిదియడమే సనాత ధర్మం అని దీనిని అమలు చేసి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు పెద్ద ఎత్తున కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. తక్షణమే జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన కిషోర్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎల్ రామాంజనేయులు చేతి వృత్తుదారుల సమైక్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు లింగమయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి హనుమంతు కుల్లాయిస్వామి మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు పార్వతీ ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయ దేవా సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఏఐటియుసి మహిళా సమైక్య నాయకులు మంజునాథ్ ఉమామహేష్ చందు శ్రీనివాసులు రాజు కృష్ణానాయక్ దుర్గాప్రసాద్ జానకి లక్ష్మీదేవి సిపిఐ జిల్లా సమితి సభ్యులు అలిపిర ఎల్లుట్ల నారాయణస్వామి జయలక్ష్మి చిత్తరచేడు రామాంజనేయులు చాంద్ బాషా గాదిలింగ నగర కార్యవర్గ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి





- "ప్రజాదర్బార్"లో ప్రజా సమస్యలపై వినతి పత్రాల స్వీకరణ
- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 08 :** అనంతపురం జిల్లాఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కార్యాలయంలో బుధవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, నాయకుల నుంచి రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## గర్ల్ చైల్డ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

- సంక్షేమ అధికారులు తరచూ హాస్టల్ విసిట్ చేయాలి.
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి- అక్టోబర్,8:-** శ్రీ సత్య సాయిజిల్లాలో సూపర్ జీఎస్టి- సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్, గర్ల్ చైల్డ్ డే, చెత్త సేకరణ, తల్లికి వందనం, పీఎం సూర్య ఘర్, వ్యవసాయం, రెవిన్యూ లపై క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఇందుకు సంబంధించి ప్రోగ్రాం షెడ్యూల్ వారు చేసుకుని ఎక్కడెక్కడ జరిగింది, ఎంతమంది పాల్గొన్నా వివరాలను తెలపాలని అన్నారు. సదరు అవగాహన కార్యక్రమాలు పాఠశాలల్లో కళాశాలల్లో వసతి గృహాలలో నిర్వహించాలని అన్నారు. ఈనెల 11న జరగబోవు " గర్ల్ చైల్డ్ డే" కార్యక్రమాన్ని చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో, కళాశాలలో, వసతి గృహాలలో ముందస్తుగానే ఈనెల 10వ తేదీనే వ్యాసరచన, వకృత్వ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను 11వ తేదీన అందించాలని అన్నారు. సదరు కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమాలకు సంబంధించి ఫోటోలు, వీడియోలు తీయించి పంపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, సిపిఓ విజయ్ కుమార్, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## తిరుమలలోభక్తులకు అందుబాటులో టిటిడి 2026 డైరీలు, క్యాలెండరు





**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 8:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల వెంకటేశ్వర స్వామిశ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్ లైన్ లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోంది.2026 సంవత్సరానికి సంబంధించి 12- పేజీలు, 6- పేజీలు, టేబుల్-టాప్-క్యాలెండర్లు, డీలెక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్ లోని హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయం, జూబ్లీహిల్స్ లోని ఎస్వీ ఆలయం, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, వేలూరులతో పాటు రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని కళ్యాణమండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది.టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వారి ఇంటి వద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లను పొందే సౌలభ్యం గతంలో లాగానే ఉంది. టిటిడి క్యాలెండర్ లు, డైరీలను టిటిడి వెబ్ సైట్ ద్వారా (www.tirumala.org, ttdevasthanams.ap.gov.in) ఆన్ లైన్ లో పొందవచ్చు.

## ధర్మవరం వై. ఎస్.ఆర్.సి. పి. నేతలకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు....



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 8:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ - వైస్సార్సీపీ అధ్యక్షులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్.సీ.పీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ధర్మవరం కి చెందిన పెద్దిరెడ్డి శ్రీనివాసులు,గోరకాటి పురుషోత్తం రెడ్డి ,గడ్డం కుళ్లాయప్ప లు నియమితులైన సందర్బంగా ధర్మవరం క్లస్టర్ -2 పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో శివారెడ్డి,కోళ్లమరం కేశవ్ రెడ్డి, చెన్నారెడ్డి,అశోక్ రెడ్డి,మల్లికార్జున, పెద్దన్నా,దేవరపల్లి శ్రీనివాసులు,చింతా శీనా, తిరుమల్ రెడ్డి, కుళ్లాయప్ప, సాకే శ్రీనివాసులు,ప్రశాంత్, టి. ఆదిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,బి. నాగార్జున,దాదు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### - దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి

- బిక్కవోలు మండలం కొమరిపాలెంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఘోర అగ్ని ప్రమాదం
- దీపావళి సామాగ్రి పేలిపోవడంతో ఆరుగురు మృతి
- మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులు
- పది మందికి పైగా తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స
- ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి
- గాయపడిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరం
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 08:** అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. దీపావళి సందర్భంగా పేలుడు సామాగ్రి తయారీ జరుగుతుండగా, ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. ఇంకా పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. ఘటన స్థలాన్ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ ఘటనపై మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి గాయపడిన వారికి అత్యవసర వైద్యం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు తగిన పరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రతి వ్యక్తికి కూడా లబ్ధి చేకూరింది

- రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 08 :** సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరుతో భారతదేశంలో మొదటిసారి ధరలు తగ్గించామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని గుంతకల్ రోడ్ లో ఉన్న శ్రీ శిరిడి సాయి సూపర్ మార్కెట్ లో సూపర్ జివిస్టీ - సూపర్ సేవింగ్స్ భాగంగా సూపర్ మార్కెట్ ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొనుగోలుదారులతో మాట్లాడి జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గయా లేదా అని మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సూపర్ జివిస్టీ - సూపర్ సేవింగ్స్ పేరుతో భారతదేశం మొత్తంమీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం సామాన్యుడి కుటుంబ భారాన్ని, ఖర్చులను తగ్గించే విధంగా ప్రతి వస్తువు మీద ట్యాక్సులను తగ్గించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ కేఎస్ జవహర్

- మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**పోరుమామిళ్ల /కడప, అక్టోబర్,08 (అంకుశం పత్రిక) :** తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ కెఎస్ జవహర్ ను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అంతకుముందు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మధ్యాహ్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకోగా జిల్లా అధికారులు, స్థానిక నేతలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పలువురు ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎస్సీ నాయకులతో భేటీ అయ్యారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఛైర్మెన్ ను కలిసిన వారిలో కడప ఆర్డిఓ జాన్ ఐర్విన్, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డీఎస్పీలు, ఎమ్మార్పీఎస్ విహెచ్ పి ఎస్ నాయకులు, స్థానిక నేతలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలకు ఆర్థిక సహాయం అందించిన దాత లయన్ గూడూరు మోహన్ దాస్.



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 8:** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ఒకేషనల్ గ్రూపుకు ప్రింటర్ ఏర్పాటు నిమిత్తం పట్టణంలోని దాత గూడూరు మోహన్ దాస్ తనవంతుగా 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.వనిత వాణి కి అందజేశారు. తదుపరి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలోని బాలికలకు ఒకేషనల్ గ్రూప్ ఎంతో ఉపయోగపడుతుందని, వారికి మరింత విద్యా బోధన కొరకు ప్రింటర్ అవసరమున్నందున, దాతగా ముందుకొచ్చిన గూడూరు మోహన్ దాస్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# రాయవరం అగ్ని ప్రమాద ఘటనపై ముందుగా స్పందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

## – హుటాహుటిన రాయవరం చేరుకున్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 08:** మండపేట నియోజకవర్గం రాయవరం శివారు అనపర్తి నియోజకవర్గం కొమరిపాలెం గ్రామానికి చెందిన లక్ష్మీగణపతి ఫైర్ వర్క్స్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే హుటాహుటిన రాయవరం వెళ్లి అక్కడ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. తనకంటే ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ సహకారాలు చేపట్టిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు మనోజ్ లకు ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రమాదంలో గాయపడిన వారిని కాకినాడ



తరలించి అక్కడ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం అనపర్తి ఎమ్మెల్యే తో పాటు మీడియాతో మాట్లాడుతూ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి కారకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళడం జరిగిందని, మృతి చెందిన వారి కుటుంబాలకు సైతం ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

# శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజలోటీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్!

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 8:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను, నేటితరం యువత కొనసాగించాలని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. తాడిమర్రి మండల కేంద్రంలో జరిగిన శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ, పెద్దమ్మ, యల్లమ్మ సాగు మహోత్సవం కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. శ్రీ పెదయ్య స్వామి, పెద్దమ్మ, యల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పెద్దయ్య స్వామి జల్ది పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతమంది జనాన్ని ఒకచోట చూడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 77 గుడికట్లలో వెలసిన ఏకైక దైవం శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి అన్నారు. పట్నం





పెదయ్య స్వామిని ఎంతో మహిమగల దైవంగా ఈ ప్రాంత ప్రజలు కొలుస్తారన్నారు. ప్రత్యేకించి ఇక్కడి సాంప్రదాయాలు చాలా భిన్నంగా ఉంటాయని.. వీటిని తరతరాలుగా కొనసాగిస్తున్నారన్నారు. గ్రామస్తులు ఈ సాంప్రదాయాన్ని ముందు తరాల వారికి అందించే విధంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో యువత చదువుకొని ఎంత ఉన్నత శిఖరాల్లో ఉన్నప్పటికీ మన ప్రాంతంలో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను మాత్రం మరువకూడదన్నారు. ఇలాంటి దైవ కార్యక్రమాల్లో అవకాశమున్న ప్రతిసారి పాల్గొని మన ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. పెదయ్య స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు...

## తాడిమర్రిలో ఘనంగా జరిగిన శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ -యల్లమ్మ సాగు మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- సంస్కృతి, సాంప్రదాయాలే మన సమాజ బలం
- తాడిమర్రి మహోత్సవంలో మంత్రి సందేశం
- వేలాదిమంది ఒకే వేదికపై చేరి ఐకమత్యాన్ని చాటారు..

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 8:** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లోని తాడిమర్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ మరియు యల్లమ్మ సాగు మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా శ్రీ పెదయ్య స్వామి మరియు యల్లమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, అంకురార్పణ, కళ్యాణోత్సవం, పూర్ణాహుతి, మహామంగళహారతి వంటి పూజలలో పాలుపంచుకున్నారు. ఆయనతో పాటు స్థానిక ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, కుల గురువులు, గణాచార్యులు, గొల్లు, కాపులు మరియు అనేక వంశస్తులు భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దయ్య స్వామి పరస సందర్భంగా జరిగిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ – 77 గుడికట్లలో వెలసిన ఏకైక దైవం శ్రీ ఆర్వేడు పట్నం





పెదయ్య స్వామి. ఈ దైవ పరుసలో వేలాదిమంది సోదర సోదరీమణులు ఒకే చోటకు చేరి ఐకమత్యాన్ని చాటుతున్నారు. మన సమాజమంతా ఒక్కటేనని, మన సాంప్రదాయాలు, మన సంస్కృతి ఎంత గొప్పవో ఈ ఉత్సవం ద్వారా ప్రతిఫలిస్తోంది. మన భవిష్యత్ తరాలకి ఈ పరస వైశిష్టత, ప్రాశిష్టతను పరిచయం చేయడం మనందరి బాధ్యత, అని అన్నారు. అలాగే శ్రీ పెదయ్య స్వామి ఆశీస్సులు అందరిమీద ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. ఈ దిశగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వానికి కూడా పెద్దయ్య స్వామి ఆశీర్వాదం లభించాలని ప్రార్థిస్తున్నాను, అని మంత్రి అన్నారు. మంత్రి ఈ సందర్భంగా మూడు వంశస్తుల కృషిని అభినందిస్తూ, ఈ మహోత్సవం మన ఐకమత్యానికి ప్రతీక. మనమంతా ఒకటిగా ఉంటేనే సమాజం మనల్ని గౌరవిస్తుంది. ఈ ఐకమత్యం ఎప్పటికీ కొనసాగాలని ఆశిస్తున్నాను, అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగుల కుంట గోపాల్ రెడ్డి, ఆర్వేటి ఆనంద్, గంగాధర, ఆర్వేటి సదా, కొంక నాగార్జున, అనుగుతి రమణ, చిల్లకాటమయ్య, వేలాదిమంది భక్తులు, కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం ఎమ్మెల్యే పరిటాల సునీత

## – నేరుగా ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 8:** పార్టీ కోసం పనిచేసిన వారికి అండగా ఉంటామని మీకు మీ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారురాప్తాడు నియోజకవర్గంలో పలువురు టిడిపి నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అండగా నిలిచారు. ఇటీవల ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబాలను, గాయపడిన వారిని ఆమె పరామర్శించారు. నేరుగా గ్రామాల్లోని వారి నివాసాలకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. రాప్తాడు మండలం రామినేపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గత నెల 2వ తేదీన టిప్పర్ కిందపడి మరణించారు. ఈ నేపథ్యంలో రామినేపల్లికి వెళ్లి శ్రీకాంత్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బరాయుడు గత నెల 22వ తేదీన గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. అలాగే ఆ కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన బులగొండ దుబ్బన్న కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. బండమీద పల్లికి చెందిన



ఆంజనేయులుకి ఇటీవల బైక్ పై వెళుతున్నప్పుడు ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగింది. ఆంజనేయులు ఇంటికి ఎమ్మెల్యే సునీత స్వయంగా వెళ్లి పరామర్శించారు. అలాగే 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. బండమీద పల్లికి చెందిన తమ్మినేని రంగయ్య ఈనెల 6వ తేదీన కిడ్నీ సమస్యలతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రాప్తాడు మండలం వరిమడుగు గ్రామానికి చెందిన గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాంగోపాల్... 13 రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాలకు అధైర్య పడవద్దని.. తమతో పాటు పార్టీ కూడా



అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వరిమడుగు గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేయడంతో పాటు ఓ కిరాణా దుకాణానికి వెళ్లి అక్కడ తగ్గిన జీఎస్టీ ధరల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్న అంశం గురించి ఆరా తీశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగిన ప్రయోజనాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా భారం అయినప్పటికీ ప్రజల కోసం జీఎస్టీ తగ్గించారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామానికి చెందిన నెల్లూరి మనోహర్ గారి మాతృమూర్తి ఈ మధ్యనే అనారోగ్యంతో మరణించగా గ్రామానికి వెళ్లి మనోహర్ గారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు

## జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్ లో నమోదు చేయండి

– ఎమ్మెల్యే డా.దాసరి సుధ



**పోరుమామిళ్ల /బద్వేలు అక్టోబర్,08 (అంకుశం పత్రిక):** జగనన్న డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.దాసరి సుధ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిపాలన వదిలేసి రెడ్ బుక్ తో పరిపాలన చేస్తోంది అన్నారు. ముఖ్యంగా మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఆస్తులు ధ్వంసం చేయడంతో పాటు, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం వంటి దుర్మార్గాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కార్యకర్తల ఇబ్బంది గమనించిన జగనన్న కార్యకర్తలను ఆదుకోవడానికి, భరోసా ఇవ్వడానికి డిజిటల్ బుక్ ను అందుబాటు లోకి తేవడం జరిగిందని ఎమ్ఎల్ఏ అన్నారు. మిమ్మల్ని కూటమి ప్రభుత్వం నాయకులు గానీ, అధికారులు గానీ ఎవరు ఇబ్బందులకు గురిచేసినా, అదే విధంగా మీకు ఎక్కడ అన్యాయం జరిగినా ఫోటో తీసి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ డిజిటల్ బుక్ నందు నమోదు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేసిన ప్రతి అంశాన్ని వైఎస్ఆర్సీపి అధికారంలోకి రాగానే, ఎవరైతే మన కార్యకర్తలు నాయకులు ఇబ్బంది పడ్డారో వారిని అందరినీ ఆదుకుంటాం అని అన్నారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఏ అధికారిని కూడా వదిలి పెట్టేది లేదు అని వాళ్ళ అందర్నీ చట్ట పరంగా శిక్ష పడేలా చూస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి జడ్.పి.టి.సి చిన్న పోలిరెడ్డి యం.పి.పి బోడపాడురామసుబ్బారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల సమ్మెపై మంత్రి మండిపల్లి ఆరా.!

**పోరుమామిళ్ల /రాయచోటి అక్టోబర్8 (అంకుశం దినపత్రిక):** కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మెపై బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అరా తీశారు. ఆర్టీసీ అధికారులను వివరణ కోరారు. దువ్వూరులో ఆళ్లగడ్డ డిపో డ్రైవర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు. విధి



నిర్వహణలో ఉన్న డ్రైవర్లపై దాడులు చేయడం సరికాదు అన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్ సర్వీసులు తిరిగి ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

## భ్రారత్‌తో యుద్ధం జరిగే అవకాశం..

### ఈసారి మాకే అనుకూలం: పాకిస్థాన్ రక్షణ మంత్రి

**న్యూఢిల్లీ :** భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూల ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అయితే, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.ముప్పు పొంచివున్న మాట వాస్తవమని ఆయన అన్నారు. ఒకవేళ యుద్ధం జరిగితే గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని ఆయన అన్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు.సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాదిరి సహనం ఈసారి ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పైవిధంగా ప్రతిస్పందించారు.

## మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

**ముంబై :** ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తే ముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది.బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2 లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. “ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని” నిపుణులు పేర్కొంటున్నారు.